
అమరచింతలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ


మదనాపురంలో గాంధీజీ, జయశంకర్ సార్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


ఖిల్లాఘణపురంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు


కొత్తకోటలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు

# జాతిపితకు ఘన నివాళి

- **గాంధీజీ, లాల్‌బహదూర్ శాస్త్రి విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు**
- **స్వచ్ఛభారత్ నిర్వహించిన న్యాయమూర్తులు, విద్యార్థులు**

జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రిజయంతి వేడుకలను సోమవారం జిల్లా కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు, ప్రధాన కూడళ్ల ,గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రజాప్రతినిధులు, నాయకులు గాంధీజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. మహాత్మాగాంధీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని న్యాయమూర్తుల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే వృద్ధాశ్రమంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించి వృద్ధులకు వైద్యులతో పరీక్షలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో ఉన్న గ్యారేజీలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను డిపో మేనేజర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, ఆర్యవైశ్య సంఘం, ఆర్య వైశ్య ఉద్యోగ సంఘం, ఉద్యోగ, ప్రజా సంఘాలు, జర్నలిస్ట్‌ల సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా జాతిపితకు నివాళులర్పించారు. వనపర్తి కేడీఆర్‌నగర్ బస్తీ దవాఖనలో గాంధీజీ జయంతిని పురస్కరించుకొని రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఖిల్లాఘణపురం మండలకేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో శ్రమదానం నిర్వహించి కంపచెట్లు, చెత్తాచెదారాన్ని తొలగించారు.

**-నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, అక్టోబర్ 2**


ఆత్మకూరులో గాంధీ జీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్


ఖిల్లాఘణపురంలో గిరిజన ఆశ్రమ పాఠశాల ఆవరణలో శ్రమదానం నిర్వహిస్తున్న విద్యార్థులు


జిల్లా కేంద్రంలో కోర్టు ఆవరణలో స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు


జిల్లా కేంద్రంలోని వృద్ధాశ్రమంలో చట్టాలపై అవగాహన, వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం


వెల్టూర్‌లో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


దొడగుంటపల్లిలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం


తోమాలపల్లెలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు


జిల్లా కేంద్రంలో ఆర్టీసీ డిపో గ్యారేజీలో గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డిపో మేనేజర్ వేణుగోపాల్


జిల్లా కేంద్రంలోని కేడీఆర్ పార్కులో పారిశుధ్య పనులను చేపడుతున్న కౌన్సిలర్, వార్డు ప్రజలు


జిల్లా కేంద్రంలో గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


పాన్‌గల్ ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి


శ్రీరంగాపూర్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


జిలాకేంద్రంలో బస్తీ దవాఖానలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో రవిశంకర్


చిన్నంబావి లో గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ సోమేశ్వరమ్మ, జెడ్పీటీసీ వెంకట్రామమ్మ


వీపనగండ్లలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న ఎంపీపీ కమలేశ్వర్ రావు

# మహాత్ముడిజీ వితంఆ దర్శనీయం

- **ఎస్పీ రక్షితా మూర్తి**

వనపర్తి టౌన్, అక్టోబర్ 2: మహాత్మాగాంధీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని ఎస్పీ రక్షితామూర్తి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సత్యం, అహింస, సత్యాగ్రహం అనే మూడు ఆయుధాలతో బ్రిటీష్ వారితో పోరాడి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన గొప్ప యోధుడు అని అన్నారు. కార్యక్రమంలో ఎస్‌బీ సీఐ మధుసూదన్, శ్రీనివాస్, అప్పలనాయుడు ఉన్నారు.


ఎస్పీ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్పీ రక్షితా మూర్తి


పెబ్బేరులో ర్యాలీని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ కరుణశ్రీ

## పరిశుభ్రతకు ప్రాధాన్యత

పెబ్బేరు, అక్టోబర్ 2 : పరిశుభ్రతకు మహాత్మాగాంధీ ఎంతో ప్రాధాన్యత నిచ్చేవారని..ఆయన స్ఫూర్తితోనే ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు బాటలు వేయాలని పెబ్బేరు మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ అన్నారు. సోమవారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా శానిటేషన్ కార్మికులకు పీపీఈ కిట్లు, స్వచ్ఛత హీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ కర్రెస్వామి, కమిషనర్ ఆదిశేషు, కౌన్సిలర్లు పార్వతి, సుమతి, ఎల్లారెడ్డి, గోపి బాబు, మేనేజర్ గణేశ్‌బాబు పాల్గొన్నారు.